## పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు బిపిసిఎల్ వినూత్న కార్యక్రమం

**వాటర్ ప్యూరిఫైయర్లు, పరిశుభ్రత కిట్ల పంపిణీ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు**



**తొలి సమయం కొత్తగూడ 14 జూలై 2026**

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ () ఆధ్వర్యంలో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ()లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ, 7వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా సంస్థ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్లను అందజేయడంతో పాటు, వాష్‌రూమ్‌లకు కొత్త టైల్ ఫ్లోరింగ్ ఏర్పాటు చేసి మరమ్మతులు చేపట్టింది. అలాగే విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు 6వ, 7వ తరగతి విద్యార్థులందరికీ పరిశుభ్రత కిట్లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. గోవింద్ రావు మాట్లాడుతూ, పాఠశాలకు అవసరమైన పారిశుధ్య మౌలిక వసతులను కల్పిస్తూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు తోడ్పాటునందించిన సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహకారం విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ చీఫ్ మేనేజర్ (మార్కెటింగ్) బి. రఘునాథ్ రావు మాట్లాడుతూ, వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా నిర్వహిస్తున్న యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులను అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఏరియా మేనేజర్ శివాజీ పాల్గొని విద్యార్థులతో ముచ్చటిస్తూ పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణపై విలు వైన సూచనలు చేశారు. కార్యక్రమం ముగింపులో స్వచ్ఛతా పఖ్వాడా అంశంపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. శుభ్రత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మకతను అభినందిస్తూ విజేతలను సత్కరించారు.

## అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్

**- 12 సీసీ రోడ్ల ప్రారంభం..**



**తొలి సమయం కొత్తగూడ 14 జూలై 2026**

ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గూడూరు గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం () కింద మంజూరైన 12 సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. గూడూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ నాయకులు తంగళ్లపల్లి సునీల్, పంజరబోయిన శ్రీనుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఒడిశా నుంచి గుజరాత్‌కు తరలిస్తున్న భారీ గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్



**తొలి సమయం కొత్తగూడ 14 జూలై 2026**

గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఒడిశా నుంచి గుజరాత్‌కు తరలిస్తున్న 20.898 కిలోల గంజాయిని గుర్తించిన పోలీసులు, గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో 20.898 కిలోల గంజాయి, మూడు ట్రావెల్ బ్యాగులు, రెండు మొబైల్ ఫోన్లు ఉన్నాయి. నిందితులపై ఎన్‌డీపీఎస్ () చట్టం కింద కేసు నమోదు చేసి, గంజాయి ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఎవరికి సరఫరా చేయాలనుకున్నారు, ఈ అక్రమ రవాణా వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా గూడూరు సీఐ వినయ్ కుమార్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోము. మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలి. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతాం. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి మత్తు పదార్థాల నిర్మూలనకు భాగస్వాములు కావాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని పోలీసులు హెచ్చరించారు.

# నూతన పరిశ్రమలతో యువత ఆర్థికంగా ఎదగాలి

**- కింద 44 ప్రాజెక్టులకు అనుమతులు జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశంలో కలెక్టర్ స్నేహ శబరిష్**

**తొలి సమయం మహబూబాబాద్ 14 జూలై 2026**

జిల్లాలోని నిరుద్యోగ యువత, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీతో పాటు అన్ని వర్గాల ప్రజలు నూతన పరిశ్రమలు స్థాపించి స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి సంబంధిత శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ () సమావేశం కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో – ద్వారా వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 60 దరఖాస్తులు అందగా, ప్రభుత్వ నిబంధనల మేరకు పరిశీలించి 44 దరఖాస్తులకు పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా, ఎస్సీ వర్గానికి చెందిన 5 మంది, ఎస్టీ వర్గానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు వివిధ ప్రభుత్వ పథకాల కింద సబ్సిడీ రుణాల మంజూరుకు ప్రతిపాదనలను కమిటీ ఆమోదించినట్లు వెల్లడించారు. జిల్లా పరిస్థితులకు అనుగుణంగా చిన్న, సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు



నిరుద్యోగ యువత ముందుకు రావాలని సూచించిన కలెక్టర్, పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, సంక్షేమ శాఖలు, బ్యాంకులు అవసరమైన సహకారం అందిస్తాయని తెలిపారు. ప్రతి ఏడాది స్వయం సహాయక సంఘాల సభ్యులకు సుమారు రూ.600 కోట్ల వడ్డీలేని బ్యాంకు లింకేజీ రుణాలు అందుతున్నాయని పేర్కొంటూ, వాటిని పౌల్ట్రీ ఫారాలు, కోల్డ్ స్టోరేజీలు, గోదాములు, రెడీమిక్స్ యూనిట్లు, మక్కజొన్న విత్తనాలు, మిర్చి ఆధారిత పరిశ్రమలు వంటి తయారీ రంగాల్లో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని మిర్చి ప్రాసెసింగ్ యూనిట్లలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అవశేషాలను పొలాల్లో కాల్చడం, వాహనాల నుంచి వెలువడే పొగ వాయు కాలుష్యానికి ప్రధాన కారణాలని పేర్కొన్న కలెక్టర్, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత శాఖలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను యువత సద్వినియోగం చేసుకోవాలని, , తదితర పోర్టళ్లలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులతో పాటు చివరి సంవత్సరం విద్యార్థులందరినీ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్న అన్ని పరిశ్రమలు కూడా పోర్టల్‌లో నమోదు చేసుకుని, పథకం నిబంధనల మేరకు అప్రెంటిస్‌లను నియమించుకోవాలని కలెక్టర్ సూచించారు. మిర్చి పరిశ్రమల్లో జ్యూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు జిల్లాలో జ్యూట్ బ్యాగుల తయారీ యూనిట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయేందర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీనివాసరావు, దేశీరామ్ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, జిల్లా ఉపాధి కల్పన అధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సవరణలో రాజకీయ పార్టీల సహకారం కీలకం

**ఓటర్లందరూ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాలి: తహసీల్దార్ రాజేశ్వర్**

**తొలి సమయం మహబూబాబాద్ 14 జూలై 2026**

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మేరకు జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ( ) సవరణ, డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మహబూబాబాద్ తహసీల్దార్ రాజేశ్వర్ సూచించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పది వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక అధికారులు రాజేంద్రప్రసాద్, విజయలతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. జిల్లాలో బూత్ లెవల్ అధికారులు (లు), బూత్ సూపర్వైజర్లు, జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సవరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించి ప్రతి ఓటరికి అవగాహన కల్పించాలని కోరారు. బూత్ స్థాయిలో ఫారాల డిజిటలైజేషన్ సాధ్యంకాని పరిస్థితుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరు హెల్ప్‌డెస్క్‌లు, ఆరు షాదీఖానాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించిన వివరాల కోసం వెంకన్న 998526



5725, నగేష్ 9440628842 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవల్ అధికారికి లేదా కార్యాలయాల్లో తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు ఫారం సమర్పించకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఎస్ఐఆర్ సవరణ, డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని గడువులోపు పూర్తి చేయడానికి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బాధ్యతాయుతంగా కలిసి పనిచేయాలని తహసీల్దార్ రాజేశ్వర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ప్రతినిధి ఎం. వెంకన్న, కాంగ్రెస్ నాయకుడు సురేష్ నాయుడు, బీజేపీ నాయకుడు శ్యాంసుందర్ శర్మ, టీడీపీ నాయకుడు పి. రాము తదితరులు పాల్గొన్నారు.

## మాటల్లో పెట్టి.. 3 తులాల బంగారం మాయం

**మహిళను టార్గెట్ చేసిన మహిళల ముఠా.. సీసీటీవీ ఆధారంగా దర్యాప్తు**




**తొలి సమయం నర్సంపేట 14 జూలై 2026**

నర్సంపేట పట్టణంలో మహిళ చేతి సంచిని కత్తిరించి సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్వతగిరి మండలం మునజకుంట తండాకు చెందిన బానోత్ నీలా నర్సంపేటలోని కెనరా బ్యాంకులో తాకట్టు పెట్టిన తన బంగారు ఆభరణాలను విడిపించుకుని వాటిని చేతి సంచిలో ఉంచుకుని బయటకు వచ్చింది. ఈ సమయంలో పని ఉన్నట్లుగా మాట్లాడుతూ ఆమె దృష్టి



మరల్చిన గుర్తుతెలియని మహిళల ముఠా, చాకచక్యంగా చేతి సంచిని కత్తిరించి అందులో ఉన్న సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలను అపహరించి అక్కడి నుంచి పరారైంది. కొంతదూరం వెళ్లిన తర్వాత బ్యాగ్ కత్తిరించబడినట్లు గుర్తించిన బాధితురాలు వెంటనే నర్సంపేట పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనాస్థలంలోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ నిందితుల గుర్తింపు, అరెస్టు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల సూచన: బ్యాంకుల నుంచి నగదు లేదా విలువైన బంగారు ఆభరణాలతో బయటకు వచ్చే సమయంలో అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**- నాణ్యమైన దర్యాప్తుతో అధిక కన్విక్షన్లు సాధించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

**తొలి సమయం మహబూబాబాద్ 14 జూలై 2026:**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ () కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితుల అరెస్టులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ ఆదేశించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి అధిక శాతం కన్విక్షన్లు సాధించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జూన్2026 నెలకు సంబంధించిన జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్షా సమావేశంఎస్పీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మహబూబా బాద్, తొర్రూరు ఎస్డీపీఓలు, జిల్లాలోని సీఐలు, ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తు కేసులు, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, దర్యాప్తు నాణ్యత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, నిందితులు అరెస్టు కాకుండా పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్ అరెస్టులను పూర్తి చేసి, ప్రతి కేసు దర్యాప్తును వేగవంతం చేయడం ద్వారా బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రేవ్ కేసులు, లాంగ్ పెండింగ్ కేసులు, మహిళలు, చిన్నారులపై నేరాలు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఆస్తి సంబంధిత కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, ఇసుక అక్రమ రవాణా, గుడుంబా తయారీ, అక్రమ మద్యం, పీడీఎస్ బియ్యం, నల్ల బెల్లం అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగించి, నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ భద్రతపై ప్రచార కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్



స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్, ఎస్సీ/ఎస్టీ కమిషన్ నుంచి వచ్చే పిటిషన్లను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని, కోర్టు సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు సకాలంలో అమలు చేయాలని సూచించారు. దర్యాప్తులో 2.0, – , వంటి సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించి శాస్త్రీయ ఆధారాలతో కేసులను బలోపేతం చేయాలని తెలిపారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు పోలీస్ స్టేషన్లకు వచ్చినప్పుడు వారి ఫిర్యాదులను మర్యాదపూర్వకంగా స్వీకరించి, సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటీవల కోర్టుల్లో కన్విక్షన్లు సాధించిన కేసుల్లో విశేష కృషి చేసిన కోర్టు డ్యూటీ అధికారులు, దర్యాప్తు అధికారులు, పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రోత్సాహకాలను అందజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పోలీసు అధికారులు, సీఐలు, ఎస్‌హెచ్‌వోలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బానోతు రూప్ సింగ్ నియామకం

**తొలి సమయం కొత్తగూడ 14 జూలై 2026**



కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బానోతు రూప్ సింగ్‌ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమా మురళి నాయక్ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం ఈ నియామకాన్ని చేపట్టినట్లు జిల్లా కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా బానోతు రూప్ సింగ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన మంత్రి సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఉమా మురళి నాయక్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పార్టీ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. బానోతు రూప్ సింగ్ నియామకాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**కొత్తగూడలో కళాశాలల బంద్ విజయవంతం**



**తొలి సమయం కొత్తగూడ, 14 జూలై 2026**

కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం కొత్తగూడ మండలంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త కళాశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏబీవీపీ పూర్వ జిల్లా కన్వీనర్ పాకాల మునిందర్ మాట్లాడుతూ, స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రైవేట్ కళాశాలలు ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యా సంవత్సరం పూర్తయినా విద్యార్థుల అసలు సర్టిఫికెట్లను ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించిన ఆయన, స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను బలహీనపరిచే లేదా ఎత్తివేసే ప్రయత్నాలు చేయకుండా, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు చందు, చరణ్, బిక్షపతి, శ్రావణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడిగా ముడిగ వీరభద్ర నియామకం

**పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న నూతన అధ్యక్షులు**

**తొలి సమయం కొత్తగూడ 14 జూలై 2026**



గంగారం మండల కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడిగా ముడిగ వీరభద్ర నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉమా మురళి నాయక్ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం ఈ నియామకాన్ని చేపట్టినట్లు జిల్లా కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. కృతజ్ఞతలు తెలిపిన ముడిగ వీరభద్రనూతన మండల అధ్యక్షుడిగా నియమితులైన ముడిగ వీరభద్ర మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మంత్రి సీతక్కకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఉమా మురళి నాయక్‌కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరినీ కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేస్తానని ఆయన పేర్కొన్నారు. ముడిగ వీరభద్ర నియామకాన్ని గంగారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్నాకు బీజేపీ లీగల్ సెల్ మద్దతు

## బానోత్ రూపు సింగ్‌కు యూత్ కాంగ్రెస్ ఘన సన్మానం



తొలి సమయం కొత్తగూడ 14 జూలై 2026

కొత్తగూడ మండల కాంగ్రెస్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బానోత్ రూపు సింగ్కు ఘన సన్మానం నిర్వహించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చొప్పరి కుమార్ నాయకత్వంలో పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు రూపు సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చొప్పరి కుమార్ మాట్లాడుతూ, బానోత్ రూపు సింగ్ నాయకత్వంలో కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ పార్టీ అభివృద్ధికి ఆయన చూపించే మార్గదర్శకత్వంలో తామంతా అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతూ, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యువత సైనికుల్లా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంజేడు ట్రస్ట్ బోర్డు చైర్మన్ బుర్కా నరేందర్, బ్లాక్ సభ్యులు కాయితోజు ఉపేంద్ర చారి, సిరబోయిన కళ్యాణ్, బోడ ఈర్య, వెలుదండి వేణు, నోముల ప్రశాంత్, హలావత్ సురేష్, గొంది రాజుతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### తుంపిల్ల శ్రీనివాస్‌లో బీజేపీ లీగల్ సెల్

### మహబూబాబాద్ జిల్లా బాధ్యులు డిమాండ్

తొలి సమయం మహబూబాబాద్ జూలై 14

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం () తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ () లీగల్ సెల్ మహబూబాబాద్ జిల్లా శాఖ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. ఈ ధర్నాలో బీజేపీ లీగల్ సెల్ మహబూబాబాద్ జిల్లా బాధ్యులు తుంపిల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తుంపిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితిని ప్రభుత్వం కల్పించిందని ఆయన మండిపడ్డారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.




**ఉపాధ్యాయ సంఘం ప్రధాన డిమాండ్లు:**

ఉపాధ్యాయులకు రావాల్సిన నూతన వేతన సవరణ () బకాయిలను వెంటనే విడుదల చేయాలి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం () నిధులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలి. సీపీఎస్ () విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని () పునరుద్ధరణ చేయాలి. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీజేపీ లీగల్ సెల్ తరపున వారికి అండగా ఉంటామని, అవసరమైతే చట్టపరమైన పోరాటాలకు కూడా వెనుకాడబోమని తుంపిల్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు, బీజేపీ లీగల్ సెల్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్చకుల సంక్షేమం, బ్రాహ్మణ సమాజ ఐక్యతే శాశ్వత పరిష్కారం

### ధర్మ పరిరక్షణకు అర్చకుల గౌరవం

### సమాజ అభ్యున్నతికి బ్రాహ్మణుల ఐక్యత

### అత్యావశ్యకండా. జితేందర్ రావు తనుగుల

తొలి సమయం మరిపెడ జూలై 14

భారతీయ సంస్కృతి, వేద సంప్రదాయం, సనాతన ధర్మ పరిరక్షణలో బ్రాహ్మణ సమాజం శతాబ్దాలుగా విశిష్టమైన పాత్ర పోషిస్తోంది. దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కాదు; అవి ఆధ్యాత్మికత, సంస్కృతి, నైతిక విలువలు, సామాజిక సమగ్రతకు ప్రతీకలు. ఈ మహోన్నత వ్యవస్థకు అర్చకులు, వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణులు జీవనాడిగా నిలుస్తున్నారు. వారి సేవలు కేవలం ఆలయాలకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజంలో ధర్మబద్ధమైన జీవన విధానాన్ని, సాంస్కృతిక వారసత్వాన్ని, విలువలను భావితరాలకు అందించే పవిత్ర బాధ్యతను నిర్వర్తిస్తున్నాయి. నేటి సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అర్చకుల సంక్షేమం, గౌరవప్రదమైన జీవనం, సామాజిక భద్రత, ఆరోగ్య రక్షణ, పిల్లల విద్య, వేద విద్యాభివృద్ధి, నైపుణ్య శిక్షణ వంటి అంశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. దేవాలయాల అభివృద్ధి ఎంత ముఖ్యమో, వాటిని నిత్యం సేవాభావంతో నిర్వహించే అర్చకుల సంక్షేమం కూడా అంతే ముఖ్యమని



ప్రభుత్వం, దేవాదాయ శాఖ, భక్తులు, సమాజం గుర్తించాలి. అదే సమ యంలో బ్రాహ్మణ సమాజం కూడా కాలానుగుణంగా ఐక్యతతో ముందుకు సాగాలి. వైదిక, నియోగి, తెలంగాణ, వెలనాటి, ఆర్వేల లేదా ఇతర శాఖల పేర్లు సంప్రదాయ గుర్తిం పులు మాత్రమే; అవి విభేదాలకు కారణం కాకూడదు. పరస్పర గౌరవం, సహకారం, సేవాభావం, సమన్వయం, సామాజిక బాధ్యత వంటి విలువలతో ముందుకు సాగినప్పుడే సమాజం మరింత బలపడు తుంది. వ్యక్తిగత అభిప్రాయ భేదాలు సహజమే అయినప్పటికీ, సమాజ ప్రయోజనాల విషయంలో అందరూ ఒకే వేదికపై నిలవాల్సిన అవసరం ఉంది. వేదాలు మనకు జ్ఞానం, క్రమ శిక్షణ, సేవ, మానవత, సమానత్వం, ధర్మాచరణ వంటి శాశ్వత విలువలను బోధించాయి. ఆ విలువలను ఆచరించి భావితరాల కు అందించడం ప్రతి బ్రాహ్మణుని ధర్మబద్ధమైన బాధ్యత. ఆధు నిక జీవన విధానంలో మార్పులు వచ్చినా ధర్మం, సంస్కృతి, వేద సంప్రదాయాలను పరిరక్షించే కర్తవ్యాన్ని ఎవరూ విస్మరిం చకూడదు. ప్రభుత్వాలు అర్చకుల సంక్షేమం కోసం చేపట్టే సానుకూల చర్యలు, దేవాదాయ వ్యవస్థలో పారదర్శకత, దేవాలయాల అభివృద్ధి, వేద పాఠశాలలకు ప్రోత్సాహం, యువ అర్చకులకు శిక్షణ, వృద్ధ అర్చకులకు సామాజిక భద్రతవంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా అమలవ్వాలి. అదే సమయంలో భక్తులు, దాతలు, ధార్మిక సంస్థలు, సేవా సంస్థలు కూడా తమ వంతు బాధ్యతను నిర్వర్తించి అర్చకుల సంక్షేమానికి తోడ్పడాలి. బ్రాహ్మణ సమాజం విద్య, సేవ, సంస్కృతి, ఆధ్యాత్మికత అనే నాలుగు బలమైన స్తంభాలపై నిలబడి దేశ నిర్మాణంలో విశేష సేవలు అందించింది. ఈ గొప్ప వారసత్వాన్ని భావితరాలకు అందించాలంటే యువతలో వేదాలపై అవగాహన పెంచడం, ఆధునిక విద్యతో పాటు సాంప్రదాయ జ్ఞానాన్ని ప్రోత్సహించడం, ధార్మిక విలువలను బలోపేతం చేయడం, సమాజంలో ఐక్యతను మరింత పటిష్ఠం చేయడం అత్యవసరం. బ్రాహ్మణ సమాజం బలపడితే వేద సంప్రదాయం బలపడుతుంది. వేద సంప్రదాయం బలపడితే సనాతన ధర్మం మరింత సుస్థిరమవుతుంది. అర్చకుల గౌరవం కేవలం ఒక వర్గం గౌరవం కాదు; అది భారతీయ సంస్కృతికి, ఆధ్యాత్మిక వారసత్వానికి ఇచ్చే గౌరవం. అందుకే అర్చకుల సంక్షేమాన్ని సమాజ సంక్షేమంలో ఒక ముఖ్యమైన అంశంగా చూడాలి. విభేదాలు సమాజాన్ని బలహీనపరుస్తాయి; ఐక్యత సమాజాన్ని బలోపేతం చేస్తుంది. పరస్పర గౌరవం, ధర్మాచరణ, సేవాభావం, సామాజిక బాధ్యత, సమష్టి సంక్షేమం అనే లక్ష్యాలతో ముందుకు సాగితేనే బ్రాహ్మణ సమాజం తన చారిత్రక బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించగలదు.

## 100 కేంద్రాల్లో సీపీఐ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఎస్ఐఆర్ ప్రక్రియ



తొలిసమయం, కొత్తగూడెం;జులై, 14:

కొత్తగూడెం (అర్బన్), పట్టణవ్యాప్తంగా సుమారు 100 కేంద్రాల్లో సీపీఐ బీఎల్ఏలు, శాఖ బాధ్యుల ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు తెలిపారు. రామవరం ప్రాంతంలో 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధ్యక్షతన నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం పట్టణంలోని అన్ని డివిజన్లలో సీపీఐ బీఎల్ఏలు, శాఖ బాధ్యులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ దరఖాస్తుల నింపడంలో ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. అలాగే ఈ ప్రక్రియపై అవగాహన లేని ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించడం అభినందనీయమన్నారు. మ్యాపింగ్ లేని దరఖాస్తుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి, ఏ ఒక్క ఓటు కూడా కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎస్ఐఆర్ ఫారాలు నింపడంలో బీఎల్ఏలు, బీఎల్‌వోలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ బీఎల్ఏలు తొగరు నరేంద్ర కుమార్, జావిద్, ఉన్నం దాసు, సీపీఐ శాఖ కార్యదర్శి ఎస్కే జలీల్, శాఖ సహాయ కార్యదర్శి సంద శ్రీనివాస్, సీనియర్ నాయకులు బయన ఈశ్వరయ్య, సూర్మేని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సవరణ కార్యక్రమంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలి

### 6) శాదీఖానాలు (6) హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు,

### ఫోన్ నెంబర్స్ 9985265725,

### వెంకన్న,9440628842, నగేష్

### మహబూబాబాద్ తహసిల్దార్ రాజేశ్వర్

తొలి సమయం మహబూబాబాద్ జూలై 14

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం జిల్లాలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ సవరణ, డిజిటలైజేషన్ కార్యక్రమంలో ఇప్పటికే క్షేత్రస్థాయిలో నిమగ్నమై బూతు లెవెల్ అధికారులు, బూతులు సూపర్వైజర్స్, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారులు, పనిచేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఇప్పటికే గుర్తించబడిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు (బి ఎల్ ఏ), క్షేత్రస్థాయిలో సిబ్బందికి సహకారం అందించాలని, ప్రతీ ఓటర్ లో చైతన్యం కల్పించాలని, ఆయన కోరారు, పట్టణంలోని పది వార్డులలో ప్రత్యేక అధికారులు రాజేంద్రప్రసాద్, విజయ, లతో కలిసి పోలింగ్ బూతులను సందర్శించి రాజకీయ పార్టీ ప్రతినిధులతో తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు,



ఫామ్ల డిజిటలైజేషన్ ప్రక్రియ బూతు లెవల్ లో కాకపోతే వెంటనే ఈ ప్రత్యేక కేంద్రాలలో సంప్రదించాలని, ఆయన సూచించారు, ఎస్ ఐ ఆర్ సవరణ,డిజిటలైజేషన్ ప్రక్రియ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా సమన్వయంతో కలిసి పనిచేసి తేదీ లోపు జిల్లా లక్ష్యంగా పూర్తి చేయాలని సూచించారు,ప్రతి ఓటరు తమకు అందిన ఎనమరేషన్ ఫామ్ పూర్తిచేసి సంబంధిత బూతు లెవల్ అధికారికి గాని, కార్యాలయాల్లో గాని సబ్మిట్ చేయాల్సి ఉంటుందని, లేనిపక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని గుర్తించాలని ఆయన సూచించారు,ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు బిఆర్ఎస్ ఎం.వెంకన్న, కాంగ్రెస్ సురేష్ నాయుడు, బిజెపి శ్యాం సుందర్ శర్మ, టిడిపి పి.రాము, పాల్గొన్నారు.

## రేవంత్ ఇకనైనా తెలంగాణ ప్రయోజనాల మీద దృష్టి పెట్టాలి: నిరంజన్ రెడ్డి

తొలి సమయం, వనపర్తి, జులై 14



రాజకీయ కక్షలు పక్కన పెట్టి రైతుల ప్రయోజనాల కోసం పని చేయాలి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని ప్యాకేజీ 1 నార్లాపూర్ లో వెట్ రన్ విజయవంతం కావడం సంతోషకరం కేసీఆర్ హయాంలోనే పూర్తయిన పంపులను రాజకీయ కక్షతో ఇన్నాళ్లు పడావు పెట్టారు 2024, 2025లో పుష్కలంగా వర్షాలు వచ్చాయి ఇప్పటికే పంపులను నడిపి నార్లాపూర్ రిజర్వాయర్ నింపుకుని ఉంటే ఈ ఏడాది కరువు వచ్చిన నేపథ్యంలో నార్లాపూర్ నుండి నీటిని ఎల్లూరుకు మళ్లించి కల్వకుర్తి ఎత్తిపోతల పరిధిలోని రైతుల పంటలకు సాగు నీరు అందించే అవకాశం ఉండేది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులు నష్టపోతున్నారు ఇప్పటికైనా పెండింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి కృష్ణా నదిలోకి వరద వచ్చిన వెంటనే కల్వకుర్తి ఎత్తిపోతల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పరిధిలోని రిజర్వాయర్లు నింపాలి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షలు పక్కనపెట్టి ప్రాంత ప్రయోజనాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని నార్లాపూర్ లో వెట్ రన్ విజయవంతం కావడంపై ఒక ప్రకటనలో స్పందించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

## మరిపెడలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన జడ్పీ సీఈఓ పురుషోత్తం



తొలి సమయం మరిపెడ జూలై 14

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహణాధికారి (సీఈఓ) పురుషోత్తం మంగళవారం పరిశీలించారు. ప్రక్రియ నిర్వహణ, రికార్డుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న సేవల తీరును ఆయన నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ (ఎమ్మార్వో) కృష్ణవేణి, ఎంపీఓ సోమ్లాల్ ఎస్ఐఆర్ ప్రక్రియ అమలు తీరును జడ్పీ సీఈఓకు వివరించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, నమోదు తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా, వేగవంతంగా ప్రక్రియను పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ పురుషోత్తం అధికారులకు సూచించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమం



తొలి సమయం మహబూబాబాద్ జూలై 14:

స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ () మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ()లో సమగ్ర అవగాహన మరియు సామాజిక సహాయ కార్యక్రమాన్ని నిర్వహించింది. 6 మరియు 7 తరగతుల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులందరూ కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని బలోపేతం చేశారు. స్వచ్ఛతా పఖ్వాడా సహాయంలో భాగంగా, వాటర్ ప్యూరిఫైయర్లను అందించింది, కొత్త టైల్ ఫ్లోరింగ్‌తో వాష్‌రూమ్‌ల మరమ్మతులు చేపట్టింది మరియు మెరుగైన ఆరోగ్యం, పారిశుధ్య పద్ధతులను ప్రోత్సహించడానికి 6 మరియు 7 తరగతుల విద్యార్థులందరికీ పరిశుభ్రత కిట్లను పంపిణీ చేసింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రిన్సిపాల్ శ్రీ . గోవింద్ రావు గారు, యొక్క అర్థవంతమైన చొరవను మరియు పాఠశాలకు అందించిన విలువైన సహాయాన్ని అభినందించారు. పాఠశాల పారిశుధ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేసినందుకు మరియు విద్యార్థులలో ఆరోగ్యకరమైన పరిశుభ్రత అలవాట్లను ప్రోత్సహించినందుకు కి ధన్యవాదాలు తెలిపారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన తెలంగాణ చీఫ్ మేనేజర్ (మార్కెటింగ్) శ్రీ . రఘునాథ రావు గారు, వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రత మరియు రోజువారీ జీవితంలో పర్యావరణ బాధ్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. క్యాంపస్‌ను అత్యుత్తమ స్థాయిలో శుభ్రంగా మరియు పరిశుభ్రంగా ఉంచినందుకు పాఠశాల యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థులను అభినందించారు మరియు ఇతరులకు ఆదర్శంగా కొనసాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ శ్రీ శివాజీ గారు కూడా పాల్గొని విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమం చివరిలో స్వచ్ఛతా పఖ్వాడా అనే అంశంపై అద్భుతమైన చిత్రాలు గీసిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ జరిగింది. శుభ్రత మరియు పర్యావరణ అవగాహన సందేశానికి వారి సృజనాత్మకతను, నిబద్ధతను గుర్తించి వారిని అభినందించారు.

## వనపర్తి జిల్లా శాలివాహన సంఘం అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలసిన గూడెంగ్రామ సంఘం



తొలి సమయం, వనపర్తి, జులై 14

వనపర్తి జిల్లా అధ్యక్షులు కీ శుభాకాంక్షలు తెలిపిన గూడెం ఇటీ వల వనపర్తి జిల్లా శాలివాహన సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ సూగూరు రాములు గారిని వారి ఇంటి దగ్గర గూడెం గ్రామ శ్రీ మొల్లమాంబ శాలివాహ సంఘం (చిన్నంబావి మం డలం) తరుపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గూడెం గ్రామ శాలి వాహన సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ సూర్యవంశం బుచ్చన్న , అధ్యక్షులు శ్రీ సూర్యవంశం శివుడు మరియు ప్రధాన కార్యదర్శి మదనాగుల వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యక్షులు గూటాల శివ కుమార్, ట్రెజరర్ సూర్యవంశం సత్యనారాయణ మరియు సూర్య వంశం మద్దిలేటి, సూర్యవంశం నాగేంద్రంపాల్గొనడం జరిగింది.

## మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ బాలరాం నాయుడు మృతి

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పూలమాలతో నివాళి

తొలి సమయం పెబ్బేరు జూలై 14



పెబ్బేరు పట్టణ కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కీ.శే. బోయ బలరాం నాయుడు గారు నేడు తుదిశ్వాస విడిచిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంటనే వారి నివాసానికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగ నివాళులర్పించారు ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బోయ బలరాం నాయుడు గారు పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం । 15 । జూలై । 2026

## నులిపురుగుల నివారణతోనే విద్యార్థుల ఆరోగ్యం: సర్పంచ్ కుంజ సుకనయ్య




**తొలి సమయం, ఇల్లందు;జులై, 14:**
హనుమంతులపాడు, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా హనుమంతులపాడు యూపీహెచ్ఎస్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా సుకున్నయ్య మాట్లాడుతూ చిన్నారుల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత, విరేచనాలు, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ భవిష్యత్తు అని పేర్కొంటూ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పిల్లల ఆరోగ్య, విద్యా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి వినియోగించిన అనంతరం తప్పనిసరిగా చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేయకుండా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అలాగే నులిపురుగుల నివారణ కోసం ప్రతి బాలబాలిక ఆరు నెలలకు ఒకసారి ప్రభుత్వం ఉచితంగా అందించే ఆల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాయం సుజాత, కుంజ రాజేశ్వరి ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**తొలి సమయం, ఇల్లందు;జులై, 14:**
ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి నాగేశ్వరరావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు డి. మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని రొంపేడు చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000 జీవన భృతిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల సాధనకు సంఘటిత పోరాటమే మార్గమని పేర్కొన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. ధనంజయ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అజ్మీర రవి, అజ్మీర నరేష్, సాదిక్, ఊకే సీతారాములు, బల్లెం ప్రసాద్, గడిదాసు రవి, కిరణ్, రాజు, గుగులోతు జగన్, ధరావత్ శ్రీను తదితరులు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద శాశ్వత బస్ స్టాప్ ఏర్పాటు చేయాలి: పీడీఎస్‌యూ




**తొలి సమయం, ఇల్లందు;జులై, 14:**
ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థుల సౌకర్యార్థం తక్షణమే శాశ్వత బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ నాయకుడు గంగాధర గణేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఇల్లందు బస్ డిపో ఎదుట పీడీఎస్‌యూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్ అందుబాటులో లేకపోవడంతో ట్రాఫిక్ ఇన్‌చార్జి సునితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర గణేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బస్ స్టాప్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇల్లందు పరిసర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులను కరెంట్ ఆఫీస్ వద్ద, టేకులపల్లి వైపు నుంచి వచ్చే వారిని సుదిమళ్ల బస్ స్టాప్ వద్ద దింపుతున్నారని, దీంతో కళాశాలకు చేరుకోవడానికి సుమారు 800 మీటర్ల నుంచి ఒక కిలోమీటరు వరకు నడవాల్సి వస్తోందని అన్నారు. ఈ కారణంగా విద్యార్థులు కళాశాలకు ఆలస్యంగా చేరుకోవడంతో పాటు, ముఖ్యంగా విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కళాశాల అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కేవలం రిక్వెస్ట్ స్టాప్‌తో సరిపెట్టకుండా, శాశ్వత బస్ షెల్టర్ ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్, లక్ష్మీనరసింహ, అఖిల్, రాంచరణ్, హేమచంద్ర, హిమబిందు, అక్షయ, మీనా, శాంతి, రష్మిక, నందిని, లలిత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## హైవే పనుల్లో భద్రత లోపాలు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్

**తొలి సమయం పెబ్బేరు జులై 14**




పెబ్బేరు మండలం, తోమాలపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి పనులు జరుగుతున్న ప్రాంతంలో సరైన డైవర్షన్, హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో రాత్రి సమయంలో వాహనాలు ఆకస్మిక మలుపు వద్ద అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇప్పటికే లారీ, కారు, ఇన్నోవా వంటి వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. ఇటీవల జరిగిన ఇన్నోవా ప్రమాదంలో ఒక కుటుంబం తీవ్ర భయాందోళనకు గురైంది.
అధికారులకు విజ్ఞప్తి:–
తక్షణమే స్పష్టమైన డైవర్షన్ ఏర్పాటు చేయాలి.– రాత్రివేళల్లో రిఫ్లెక్టర్లు, ఫ్లాషింగ్ లైట్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.– మరిన్ని ప్రమాదాలు జరగకుండా వెంటనే భద్రతా చర్యలు చేపట్టాలి.
ప్రజల ప్రాణాలు అమూల్యం నిర్లక్ష్యం కాదు, భద్రతే ముఖ్యం.

# ఊరూరికి మద్యం సరఫరా చేస్తున్న వైన్ షాప్ నిర్వాహకులు..!

**చోద్యం చూస్తున్న అధికారులు..**

**పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన కరువు..**

**అక్రమ విక్రయాలపై మరిపెడ**

**మండల ప్రజలు ఆందోళన**






**తొలి సమయం మరిపెడ జూలై 14**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని పలు గ్రామాలు, తండాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం సరఫరా జరుగుతోందనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మరిపెడ మండల కేంద్రంలోని కొన్ని వైన్ షాపుల నుంచి గ్రామాలకు అక్రమంగా మద్యం తరలించి బెల్ట్ షాపుల ద్వారా విక్రయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం బహిరంగ రహస్యంగా మారినా సంబంధిత ఎక్సైజ్, పోలీసు అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికుల కథనం ప్రకారం ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల్లో మద్యం గ్రామాలకు తరలిస్తున్నారని చెబుతున్నారు. అక్కడ అనధికారికంగా ఏర్పాటు చేసిన బెల్ట్ షాపుల ద్వారా విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లోనే సులభంగా మద్యం లభిస్తుండటంతో యువతతో పాటు కూలీలు కూడా ఎక్కువగా మద్యానికి అలవాటు పడుతున్నారని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని, కుటుంబ కలహాలు, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని మహిళలు వాపోతున్నారు. గ్రామాల్లో బహిరంగంగానే మద్యం విక్రయాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని, పలుమార్లు ఫిర్యాదులు చేసినా తనిఖీలు నిర్వహించడం లేదా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మద్యం విక్రయాలకు స్పష్టమైన నిబంధనలు రూపొందించినప్పటికీ వాటిని కొందరు వైన్ షాప్ నిర్వాహకులు ఉల్లంఘిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. లాభాల కోసం గ్రామాలకు మద్యం సరఫరా చేస్తూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇలాంటి అక్రమ వ్యాపారాల వల్ల ప్రభుత్వ ఆదాయానికే కాకుండా చట్టబద్ధంగా వ్యాపారం చేస్తున్న ఇతర దుకాణాలకూ నష్టం జరుగుతోందని అభిప్రాయపడుతున్నారు. అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటిస్తున్నప్పటికీ, గ్రా మాల్లో అక్రమ విక్రయాలు మాత్రం యథావిధిగా కొనసాగు తున్నాయని ప్రజలు చెబుతున్నారు. దీంతో అధికారులు, అక్రమ వ్యాపారుల మధ్య కుమ్మక్కు ఉందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన వివరణ వెలువడలేదు. జిల్లా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మరిపెడ మండలంలోని గ్రామాల్లో ప్రత్యేక దాడులు నిర్వహించాలని, గ్రామాలకు అక్రమంగా బెల్ట్ షాపులకు వైన్ షాప్ ద్వారామద్యం సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించి గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు మరిపెడ మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధం





**తొలి సమయం, వనపర్తి, జులై 14**
పార్టీలు విమర్శలకే కాదు ప్రజాస్వామ్య పరిరక్షణలో కూడా ముందుండాలి. ఓటమి, గెలుపులతో సంబంధం లేకుండా నిత్యం ప్రజలలో నాయకులు ఉండాలి. పట్టణ సర్ప్రక్రియను సమీక్షించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పట్టణంలో సర్(ఓటర్ జాబితా సవరణ) జరుగుతున్న విధానాన్ని ముఖ్య నాయకులు, బి.ఆర్.ఎస్ పార్టీ బి.ఎల్. ఏలతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణములో మరింత చురుకుగా పనిచేసి మందకొడిగా సాగుతున్న ఓటర్ జాబితా నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో మన పార్టీ బి.ఎల్. ఏలు సర్ప్రక్రియలో చురుకుగా పాల్గొంటూ అధికారులు చెబుతున్నారు అని రాష్ట్రంలో నిజమైన ప్రజాసంక్షేమ పాలన రావాలంటే నీతిమాలిన రాజకీయాలు పోయి నిజమైన ఓటర్లు గుర్తింపు పొందాలని అందుకే నాయకులు, కార్యకర్తలు, బి.ఎల్. ఏలు నిత్యం శ్రమించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని ఓటర్ నమోదుతో పాటు వారి సమస్యలు కూడా గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తూ నిత్యం ప్రజలలో ఉండాలని పిలుపునిచ్చారు. పట్టణ నాయకులు ఈ పదిరోజులు బూతులవారిగా తిరగడం వల్ల అవగాహనతో పాటు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని కోరారు. ఈ సమీక్షలో పట్టణ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్, గట్టు యాదవ్, బి.లక్ష్మయ్య, వాకిటి. శ్రీధర్, కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్స్ ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిరంజనుడి సుడిగాలి పర్యటనలు. ప్రభుత్వం నిర్దేశించినసర్ ప్రక్రియ సజావుగా సాగాలని కాంక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తూ నాయకులను సన్నద్ధం చేస్తూ నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి చేస్తున్న సుడిగాలి పర్యటనల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాజధాని నుండి మంత్రులను పిలిపించుకొని వ్యక్తిగత విమర్శలకు పరిమితమవుతున్న అధికార పార్టీ నాయకులకు తన పనితనంతోనే సమాధానం చెబుతున్నాడని ప్రజలు చర్చించుకోవడం జరుగుతుందని అశోక్ అన్నారు. తుప్పుపట్టిన విమర్శలతో ప్రజలలో పలచన అయిన కాంగ్రెస్ నాయకులు. రాష్ట్ర వ్యాప్తంగా సర్ ప్రక్రియ ఒక యజ్ఞంలా కొనసాగుతుంటే ప్రజలకు సహకరించాల్సిన అధికార పార్టీ నాయకులు ఓట్లతో మనకు పనేంటి ఎన్నికల నాటికి డబ్బులు వెదజల్లి విజయం సాధించవచ్చు అని కలలు కంటున్నారని అశోక్ ఘాటుగా విమర్శించారు. అభివృద్ధి ప్రదాత నిరంజన్ రెడ్డి సాధించిన అభివృద్ధితో పోటీపడలేక అసహనంతో వ్యక్తిగత దూషణలు చేస్తున్న నాయకులకు ప్రజలే



తగిన బుద్ధి చెబుతారని అశోక్ జోస్యం చెప్పారు. ఏది ఏమైనా సర్(ఓటర్ జాబితా సవరణ)లో ప్రజలు పాల్గొని తమ ఓటు నమోదు చేసుకొని రాబోయే ఎన్నికల్లో అభివృద్ధి కోసం కృషిచేసే నాయకులు అండగా నిలవాలని అశోక్ విజ్ఞప్తి చేశారు.

# 19న అత్యవసర సమావేశం



**తొలి సమయం, ఇల్లందు;జూలై 14:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాన్స్ మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్, ఈవెంట్ ఆర్గనైజర్స్‌ను ఒకే వేదికపైకి తీసుకువచ్చి బలోపేతమైన సంఘాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, సంఘం రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు జూలై 19న (ఆదివారం) ఇల్లందు పట్టణంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించనున్నట్లు భద్రాద్రి జిల్లా మాస్టర్స్, డాన్సర్స్, యాంకర్స్ అండ్ ఈవెంట్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ (బీఎండీఏఈఏ) ప్రతినిధులు ఏ. శ్రీకాంత్, చింత సాయి కిరణ్, కడారి వెంకటేష్ తెలిపారు. మంగళవారం ఇల్లందులో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ, సంఘంఏర్పాటు, సభ్యత్వనమోదు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, భవిష్యత్ కార్యాచరణ, కళాకారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, జిల్లాస్థాయిలోచేపట్టనున్నకార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రతి డాన్స్ మాస్టర్, డాన్సర్, యాంకర్, ఈవెంట్ ఆర్గనైజర్ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై సంఘ బలోపేతానికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని కళాకారుల ఐక్యతే సంఘానికి బలమని, అందరూ భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. సన్నాహక సమావేశంలో కొత్తగూడెం నుంచి ప్రవీణ్, యాకూబ్, పాల్వంచ నుంచి ప్రేమ్, పృధ్వి, భద్రాచలం నుంచి శ్యామ్, దిలీప్, మణుగూరు నుంచి సాగర్ పాల్గొని సమావే శాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఇల్లందు డాన్స్ మాస్టర్స్ శేఖర్, రాజేష్, సాయి మాస్టర్, ప్రతాప్, కర్న రాము, దినాకర్, పవన్ కళ్యాణ్, కార్తీక్, కళ్యాణ్ పాసి పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీ కోసం 15న చలో హైదరాబాద్.. కరపత్రం విడుదల



**తొలి సమయం పెబ్బేరు జూలై 14**
పెబ్బేరు అమాలి సంఘం కార్యాలయంలో జులై 14న చలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని జులై 15న హైదరాబాదులో ఇందిరాపార్క్‌లో జరుగు మహా ధర్నాకు వందలాదిగా తరలి రావాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండ్ల రాజు సిపిఎం మాజీ ఎంపీటీసీ కార్యదర్శి జి బాలయ్య మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగ హామీని కేంద్ర బీజేపీ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 10 లక్షలకు పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలకు వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 20000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి భర్తీ చేయాలని, డీఎస్సీ, జేఎల్, డిఎల్, గ్రూప్ 1, 2,3, 4 లతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊసన్న హమాలీ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు నాయకులు పెద్ద మన్యం మహేష్ పెద్ద నరసింహ చెన్నయ్య సురేష్ శివాజీ మహేందర్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభలో పెబ్బేరుకు ప్రాధాన్యత పలువురికి రాష్ట్ర జిల్లా పదవులు

**తొలి సమయం పెబ్బేరు జులై 14**
పెబ్బేరు ఆర్యవైశ్య మహాసభ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా పెబ్బేరు పట్టణానికి చెందిన ఇటుకూరి బుచ్చయ్య శెట్టి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా.. కోశాధికారిగా బుస్స రమేష్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా సంబు జయప్రకాష్ ఎన్నికయ్యారు. అదేవిధంగా పట్టణానికి చెందిన పలువులు ఆర్దవైశ్య మహిళలు, పురుషులు రాష్ట్ర స్థాయిలో.. చాలా మంది జిల్లా స్థాయిలో పదవులను వరించారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా మురళీధర్ గుప్తా, రాష్ట్ర టూరిజం శాఖ ఛైర్మన్ పి. జయరామయ్య, వైస్ ఛైర్మన్ గా బి. విజయ్, వాణిజ్యసెల్ వైస్ ఛైర్మన్ గా బి. రవి కుమార్, రాజకీయ కమిటీ వైస్ ఛైర్మన్ గా ఎ. సుబ్బయ్య గుప్తా, రాష్ట్ర వర్తక వాణిజ్య కమిటీ కార్యదర్శిగా బి. శ్రీనివాసులు, వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులుగా ఎ. రవికుమార్, పి. జగన్, మహాసభ కార్యదర్శులుగా ఇ. శ్రీధర్, కె. చరణ్, ఎ. శివకుమార్, ఇ. యాదయ్య, సహాయ కార్యదర్శులుగా కె. విజయ్ కుమార్, ఓ. రాజ్ కుమార్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా రాజు, జి. శ్రీనివాసులు, ఈ. శ్రీనివాసులు, డి. బాలరాజు, సలహాదారులుగా ఎన్. శ్రీనివాసులు, బి. విజయ భాస్కర్, ఇ. రామక్రిష్ణ, జి. సింహయ్య, కె. బాల చంద్రయ్య, వాణిజ్య కమిటీ వైస్ ఛైర్మన్ గా ఎస్. అశోక్, పి. ప్రభాకర్, రాజకీయ కమిటీ వైస్ ఛైర్మన్లుగా ఆర్. రాజు, ఎస్. రవి కుమార్, విద్యా కమిటీ వైస్ ఛైర్మన్లుగా ఇ. రామ్ కుమార్, జన గణన కమిటీ వైస్ ఛైర్మన్ గా ఎన్. రాజశేఖర్ శెట్టి, రక్తదాన కమిటీ వైస్ ఛైర్మన్లుగా బి. వేణుగోపాల్, ఎ. రవికుమార్, యువజన సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్. బాల్ శెట్టి, పి. వినోద్, కార్యదర్శులుగా శివకుమార్, డి. కార్తీక్, ఎ. కార్తీక్ లు ఎన్నికయ్యారు. మహిళా విభాగంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా కార్యదర్శిగా డి. కవిత, కార్యనిర్వాహక సభ్యులుగా కె. జ్యోతి, సి. హరిత, జిల్లా కోశాధికారిగా ఎస్. సంధ్య, ఉపాధ్యక్షులుగా ఎల్. భాగ్యలక్ష్మి, ఎస్. గీత, డి. లక్ష్మి, ఇ.







మాధవి, ఎన్. శ్రీదేవి, బి. సుభాషిణి, ఎన్. లత, కార్యదర్శులుగా బి. అనిత, డి. సుమలత, కె. అలివేలమ్మ, కె.భార్గవి, బి. సరస్వతి, సి. మిట్టు(లహరి), బి. కవిత, సహాయ కార్యదర్శులుగా ఆర్. ఉమ, ఎస్. సుమలత, ఎన్. స్వరాజ్యం, గుబ్బ మాధవి, ఇ. లావణ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా డి. రాధిక, ఎల్. రాధ, కె. రాధికలు ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు ఇటుకూరి బుచ్చయ్య శెట్టి తెలిపారు. 15వ తేదీ బుధవారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ సమక్షంలో ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించనున్నామని, జిల్లా ఆర్యవైశ్యులందరూ కార్యక్మాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఆంజనేయ ఆలయంలో అన్న ప్రసాద వితరణ

**తొలి సమయం పెబ్బేరు జూలై 14**



శ్రీ స్వయంభూ మిట్ట భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నేడు అమావాస్య సందర్భంగా నిన్న మధ్యాహం నిర్వహించిన అన్నప్రసాద సేవకు మరియు భజన కార్యక్రమం అనంతరం అల్పాహార ప్రసాద వితరణలో భాగంగా అల్పాహార ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన జననీ హాస్పిటల్ అధినేత డా. జయచంద్ర రెడ్డి గారిని శ్రీ స్వయంభూ మిట్ట భక్తాంజనేయ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో చిరు సన్మానం నిర్వహించి ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందించడం జరిగింది... వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీమిట్ట భక్తాంజనేయ స్వామి వారి అనుగ్రహము ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూఅల్పాహార దాత సుఖీభవశ్రీ స్వయంభు మిట్ట భక్తాంజనేయ సేవ సమితిశ్రీ స్వయంభుమిట్ట భక్తాంజనేయ దేవస్థానం పెబ్బేరు.